విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell:9247819181, 8309605189



TITLE Code TEL TEL12230

మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల    శుక్రవారం 24 మే 2024    పేజీలు : 4 వెల : రూ.2


# రేషన్ కార్డుదారులకు


## రేవంత్ సర్కార్ బంపర్ న్యూస్..




**మన వార్త** :రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం బంపర్ న్యూస్ చెప్పింది. ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా వచ్చే ఏడాది జనవరి నుంచి సన్న బియ్యం పంపిణీ చేసేందుకు సర్కార్ ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ మేరకు ఇప్పటికే సన్న బియ్యం సాగు, ఉత్పత్తి, ప్రొక్యూర్మెంట్, మిల్లింగ్‌పై అధికారులు ఫుల్ ఫోకస్ పెట్టారు. ఈ క్రమంలోనే పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, సంక్షేమ హాస్టళ్లు, అంగన్‌వాడీ సెంటర్లకు సన్న బియ్యం అందిస్తుండగా రేషన్ షాపుల్లో దొడ్డు బియ్యాన్ని సరఫరా చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 90.23 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. వారి కోసం ప్రతి నెలా 1.75 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అందిస్తుండగా.. ఏడాదికి 21 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరం. ప్రస్తుతం సర్కారు తీసుకున్న నిర్ణయంతో 2.82 కోట్ల మంది లబ్ధి పొందనున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం పీడీఎస్ ద్వారా సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టబోతోంది.

# ముంచుకొస్తున్న కొత్త వేరియంట్

- సింగపూర్‌ను కోవిడ్ కొత్త వేరియంట్ కుదిపేస్తోంది...
- భారీగా నమోదవుతున్న కేపీ1, కేపీ2 వేరియంట్ కేసులు ...
- గడిచిన 20 రోజుల్లో ఆదేశంలో 34 వేల కేసులు ...
- భారత్‌తో కూడా నమోదవుతున్న కొత్త వేరియంట్ కేసులు ...
- అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్న వైద్య ఆరోగ్య శాఖ ...



**మన వార్త** :హైదరాబాద్ కోవిడ్ ముప్పు మళ్లీ ముంచుకొస్తోందా.. మరోసారి వైరస్ పంజా విసరబోతోందా అంటే అవుననే అంటున్నారు వైద్య నిపుణులు. ఇప్పటికే సింగపూర్‌ను కోవిడ్ కొత్త వేరియంట్ కుదిపేస్తోంది. కేపీ1, కేపీ2 వేరియంట్ కేసులు భారీగా నమోదవుతున్నాయి. కొత్త వేరియంట్ వ్యాప్తి అధికంగా ఉన్నట్లు అక్కడి వైద్యులు పేర్కొంటున్నారు. గడిచిన 20 రోజుల్లో ఆదేశంలో 34 వేల కేసులు నమోదయ్యాయని అధికార వర్గాలు వెల్లడించాయి.సింగపూర్‌లో నమోదవుతున్న కేసులన్నీ జేఎన్1 సంబ్ వేరియంట్లే అని వైద్యులు చెబుతున్నారు. కంగారు చెందాల్సిన అవసరం లేదని పేర్కొంటున్నారు.ఇప్పటి వరకు కేపీ2 వేరియంట్ కేసులు 290, కేపీ1 కేసులు 34 నమోదైనట్లు కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు.ఇదిలా ఉంటే కోవిడ్ కొత్త వేరియంట్లు సింగపూర్‌లో విజృంభిస్తున్నాయి. మే 5 నుంచి 11 మధ్య కేవలం వారం వ్యవధిలో 25,900 కేసులు నమోదు కావడం వైరస్ తీవ్రతకు అద్దం పడుతోంది. భారత్‌లో ఇలాంటి పరిస్థితి ఉండదని వైద్య ఆరోగ్య శాఖ చెబుతోంది. అయినా అప్రమత్తంగా ఉండాలని సూచిస్తోంది.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


# నూతన ప్రభుత్వం ముందున్న అంతర్జాతీయ సవాళ్లు..!

- ప్రస్తుతం అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన 5వ దేశంగా భారత్
- 2030 నాటికి మూడవ స్థానానికి చేరాలని కలలు కంటున్న భారత్
- అగ్రగామి దేశాల సరసన భారతం నిలవడానికి కొత్త ప్రభుత్వం మరింత ఆలోచనలను, నవ్య పథాన కృషి చేయాలి




డెస్క్ **మన వార్త** : 18వ పార్లమెంట్ ఏర్పాటుకు సుదీర్ఘకాలం పాటు జరుతున్న సాధారణ ఎన్నికలు 01 ఏప్రిల్ నుంచి 01 జూన్ 2024 వరకు కొనసాగుతున్నాయి. జూన్ 04న ఫలితాలు వెలువడి నూతన ప్రభుత్వం ఏర్పడనుంది. నూతనంగా ఏర్పడనున్న కేంద్ర ప్రభుత్వానికి పలు జాతీయ అంతర్జాతీయ సమస్యల మాలలు ఎదురు చూస్తూ సవాళ్లు విసురుతున్నాయి. అంతర్జాతీయ వేదికలో యూఎస్ పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యి చందంగా మారి, అమెరికా పరువుప్రతిష్టలను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. యువభారతంలో ఉద్యోగ ఉపాధుల కల్పన, సంక్షేమ పథకాలతో పాటు సమ్మిళిత సమగ్రాభివృద్ధికి సమతుల్యంగా బాటలు వేయడం, ప్రైవేటీకరణతో పాటు పెట్టుబడుల ఉపసంహరణలు, దేశీయ వలసల కట్టడి, పేదరిక నిర్మూలన, నైపుణ్య యువత సృష్టి, పారిశ్రామిక ప్రగతి లాంటి పలు సమస్యల రాజ్యమేలుతున్న వేళ నూతన ప్రభుత్వానికి అనేక సవాళ్లు ఎదురుకానున్నాయి. రష్యా – ఉక్రెయిన్ యుద్ధం 24 ఫిబ్రవరి 2022 నుంచి గత 29 మాసాలుగా భీకరంగా కొనసాగుతున్న నేపథ్యంలో ఉక్రెయిన్‌కు వెన్ను దన్నుగా ఉంటూ వస్తున్న ప్రపంచ ఆర్థిక, మిలిటరీ శక్తిగా పేరొందిన అగ్ర అమెరికా నేడు తీవ్రమైన సందిగ్ధంలో పడి కొట్టుమిట్టాడుతున్నది. ఈ విషయంలో అమెరికన్ సమాజంతో పాటు యూఎస్ పాలకులు విభిన్న రకాలైన వాదనలు చేస్తూ జో బైడెన్‌ను ఇరకాటంలోకి నెడుతున్నారు. యుద్ధ ముగింపు కోసం ఎదురు చూస్తున్న యూఎస్ ప్రభుత్వం ఉక్రెయిన్‌కు పూర్తి చేయూత అందించలేక, రష్యా ఆదిపత్యాన్ని సహించలేకుండా కుడితిలో పడిన ఎలుక వలె కొట్టుమిట్టాడుతున్నది. గత 7 మాసాలుగా జరుగుతున్న ఇజ్రాయిల్ – హమాస్ యుద్ధంలో ఇజ్రాయిల్‌ను వారించినప్పటికీ అది కాల్పుల విరమణకు ముందుకు రాకపోవడంతో ఇజ్రాయిల్‌కు ఆయుధాలు, ఆర్థిక సహాయం అందించడం పూర్తిగా విరమించకుండా సందిగ్ధంలో సతమతమవుతున్నది. ఈ రెండు యుద్ధాల విషయంలో అమెరికా కడు దయనీయ స్థితిలో ఉంటూ ఏం చేయాలో పాలుపోక దయనీయమైన స్థాయికి చేరింది. నేడు అమెరికా ఆధిపత్యానికి గండి కొడుతూ పెను సవాళ్లుగా ఈ రెండు యుద్ధాలు నిలుస్తున్నాయి.

# టీఎస్ ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్ష విజయవంతం



హైదరాబాద్ **మన వార్త** :: టీఎస్ ఎడ్‌సెట్ –2024 ప్రవేశ పరీక్ష విజయవంతంగా నిర్వహించారు. ఆన్‌లైన్ కంప్యూటర్ బేస్డ్ విధానంలో గురువారం నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్షకు 87 శాతం మంది హాజరైనట్లు టీఎస్ ఎడ్ సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ ఆలువాల రవి ప్రకటించారు. టీఎస్ ఎడ్‌సెట్‌కు 33,879 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అయితే వీరికి రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహించారు. సెషన్–1లో 16,929 మందికి గానూ 14,633 మంది, సెషన్–2లో 16,950 మందికి గానూ 14,830 మంది అభ్యర్థులు హాజరయ్యారు. తొలి సెషన్‌ను ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, రెండో సెషన్‌ను మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 79 సెంటర్లలో పరీక్షల నిర్వహణ కొనసాగింది.

# అక్రమాలకు సంబంధించిన చిట్టా ల్యాప్ ట్యాప్‌లోనే ఉంది

**– ల్యాప్‌టాప్‌ను డీకోడ్ చేసే పనిలో అధికారులు**



హైదరాబాద్ : ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో హైదరాబాద్ సీసీఎస్ ఏసీపీ ఉమామహేశ్వరరావుకు న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ మేరకు ఆయనను పోలీసులు చంచల్‌గూడకు తరలించారు. అలాగే ఆయన బంధువులతో పాటు స్నేహితుల నివాసాల్లోనూ ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారు ఏసీబీ అధికారులు.అవినీతి అనకొండ ఉమామహేశ్వరరావు అక్రమ భాగోతాలు ఒక్కొక్కటి బయటపడుతున్నాయి. ఏసీపీగా ఉమామహేశ్వరరావు దొరికినంతా దోచుకున్నాడు. చెయ్యి తడపనిదే పనికాదంటూ గట్టిగానే వెనకేశాడు. న్యాయం కోసం వెళ్ళిన బాధితులకు చుక్కలు చూపించించాడు. సివిల్ కేసులను క్రిమినల్ కేసులుగా మార్చి లక్షల రూపాయలు జేబులో వేసుకున్నట్లు తెలియడంతో అధికారులే షాక్‌కు గురయ్యారు. మొత్తంగా 3 కోట్ల 45 లక్షల రూపాయల సొత్తును గుర్తించారు అధికారులు. ఉమామహేశ్వరరావు నివాసంలో 38 లక్షల నగదు, 60 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ శివార్లతో సహా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ 17 ప్రాంతాల్లో స్థిరాస్తులను అధికారులు గుర్తించారు. ఆర్ఎస్ కన్‌స్ట్రక్షన్స్ విల్లా కొనుగోలుకు 50 లక్షల పెట్టుబడి పెట్టినట్లు తెలిపారు. షామీర్‌పేట్‌లో రూ.80 లక్షలు విలువైన ఎకరం భూమి, 333 గజాల విల్లాను గుర్తించారు. ఘట్‌కేసర్‌లో నాలుగు ప్లాట్లు, శామీర్‌పేట్‌లో 14 గుంటల బినామీ భూమి, అశోక్‌నగర్‌లో ఉన్న అపార్టుమెంట్‌లో మూడు ఫ్లాట్లను, కూకట్‌పల్లిలో 200 గజాల ఫ్లాట్‌ను గుర్తించారు. ఏపీలోని విశాఖపట్టణంలో 25 సెంట్ల భూమి, చోడవరంలో 5.92 ఎకరాలు, 240 గజాల ప్లాట్, దొండపూడిలో 2.20 ఎకరాల బినామా ఆస్తులపై దర్యాప్తు సాగిస్తున్నారు అధికారులు. మరోవైపు కీలక డాక్యుమెంట్స్‌తో పాటు ఉమామహేశ్వరరావు ల్యాప్‌టాప్‌ను కూడా స్వాధీనం చేసుకున్న అధికారులు దానిని డీకోడ్ చేసే పనిలో పడ్డారు. అక్రమాలకు సంబంధించిన చిట్టా ఆ ల్యాప్ ట్యాప్‌లోనే ఉన్నట్లు భావిస్తున్నారు. దాన్ని డీకోడ్ చేయడం వల్ల మరికొంతమంది బయటకొచ్చే అవకాశం కనిపిస్తున్నాయి.

## కొత్తగూడెం జిల్లా లో ఏసీబీకి చిక్కిన అవినీతి అధికారి...



**కొత్తగూడెం, మే 23(మన వార్త ప్రతినిధి )**
కొత్తగూడెం భద్రాద్రి జిల్లా చర్ల మండలం డిప్యూటీ తహశీల్దారు భరణిబాబు గురువారంరోజు ఎసిబికి చిక్కారు. భరణిబాబు 20 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కారు. పాసుపుస్తకం ఇచ్చేందుకు రైతును. డిటి భరణిబాబు లంచం అడగడంతో సదరు వ్యక్తి ఎసిబిని ఆశ్రయించాడు. దీంతో వలపన్ని డిప్యూటీ తహశీల్దారును ఎసిబి అధికారులు పట్టుకు న్నారు

## గొల్లగూడెం గ్రామంలో ఏడాదికే రోడ్డు పగుళ్లు...



**భద్రాది కొత్తగూడెం, మే23( మన వార్త ప్రతినిధి )**
భద్రాది కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం గొల్లగూడెం గ్రామంలో ఏడాదికే రోడ్డు పగుళ్లు ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు. గొల్లగూడెంలో గత ఏడాది నిర్మించిన సీసీ రోడ్డు పగుళ్లు ఏర్పడ్డాయి పనిలో నాణ్యత లోపించి ఏడాది తిరగక ముందే, పగుళ్లు, గుంతలు ఏర్పడ్డాయి. రోడ్డు కోసం ప్రజలు, ప్రజాప్రతినిధులు విజ్ఞప్తి మేరకు అంగన్వాడి కేంద్రాల నుంచి గొల్లగూడెం వరకు 20 లక్షలు వ్యయంతో గత సంవత్సరం క్రితం నిర్మించారు. నిర్మాణ సమయంలో నాణ్యత సరిగా పాటించకపోవడంతో ఏడాదైన కాలేదు అప్పుడే పగుళ్లు, గుంతలు ఏర్పడ్డాయని ప్రజలు వాపోయారు. నాలుగు కాలాలు మన్నికగా ఉండాల్సిన రోడ్డు ఏడాదికే పగుళ్లు ఏంటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. నిత్యం ఈ రోడ్డుపై వాహనదారులు ప్రయాణిస్తుంటారు. ఇలాంటి సందర్భంలో ఎలాంటి ప్రమాదాలు జరగకముందే అధికారులు, నాయకులు స్పందించి మరమ్మతులు చేయగలరని గ్రామస్తులు కోరుతున్నారు.

## అభిమానం చాటుకున్న వికలాంగుడు ఓదెల నరేష్..



**–వేములవాడ రాజన్నను దర్శించుకున్న సిద్దిపేట జిల్లా మేరు సంగం అధ్యక్షులు కరాటే కృష్ణ**

**వేములవాడ మే 23 (మన వార్త ప్రతినిధి నందు):**
వేములవాడ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి వస్తున్నా అని వికలాంగుడు ఓదెల నరేష్ కి ఫోన్ చేసి తెలుపగ కృష్ణ అన్న మీద ప్రేమాభిమానంతో కృష్ణన్న ఫోన్ ను స్పందించి వెంటనే దర్శనానికి తీసుకెళ్లి దగ్గర ఉండి దర్శనం ఛేహించి తన అభిమానాన్ని చాటుకున్న వికలాంగుడు ఓదెల నరేష్ వేములవాడ రాజరాజేశ్వర స్వామి కృపాకటాక్షాలతో కరాటే కృష్ణ రానున్న రోజుల్లో మంచి ఉన్నత పదవులు పొందాలని వారి కుటుంబం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని వికలాంగుడు ఓదెల నరేష్ కోరుకున్నాడు.

## రాజన్న ఆలయ ఇంచార్జ్ ఈవోగా బాధ్యతలను చేపట్టిన రామకృష్ణ..



**వేములవాడ మే 23 (మన వార్త ప్రతినిధి నందు):**
వేములవాడ రాజన్న ఆలయ ఈవో డి.కృష్ణ ప్రసాద్ అనారోగ్య నేపథ్యంలో 15 రోజులు సెలవు పెట్టిన సందర్భంగా ఆర్జేసి రామకృష్ణ ను రాజన్న ఇంచార్జి ఈఓ గా కమిషనర్ ఆదేశాల మేరకు ఈరోజు పదవి బాధ్యతలను స్వీకరించారు.

## రాజన్నను సేవలో సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్




**వేములవాడ మే 23( మన వార్త ప్రతినిధి )**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని గురువారం సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం అర్చకులు ఆయనకు ఆశీర్వచనం గావించి, రాజన్న లడ్డు ప్రసాదం అందజేశారు. ఆయన వెంట డైరెక్టంYSSవర్మ, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, ఉన్నారు.

# అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో

## ఘనంగా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలూ ...



**–పూజలో పాల్గొన్న భక్తులు**

**ఇల్లంతకుంట, మే23( మన వార్త ప్రతినిది )**
కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థాన్ వారు ఏర్పాటు చేసిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలూ వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, ప్రత్యేక పూజలుచేసి, స్వామి వారి వ్రతంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు కన్నుల పండుగ నిర్వహించబడ్డాయని భక్తులు కొనియాడారు. ఈ అవకాశం కల్పించినందుకు అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థాన్ వారికి భక్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం భక్తులకు భోజన ఏర్పాట్లు చేశారు . ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థాన్ కమిటీ సభ్యులు, వైశ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పట్టివేత...



**–ఇద్దరిపై కేసు నమోదు**

**సైదాపూర్ మే 23(మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**
కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రం నుంచి అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోగా డ్రైవర్ పరారీలో ఉన్నట్లు సైదాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ జున్ను ఆరోగ్యం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం... గురువారం తెల్లవారు జామున పోలీసు సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా వెంకటేశ్వర్లపల్లి గ్రామ శివారులో టీఎస్08 యుబి 3009 టాటా ఏసీ వాహనం వదిలి వెళ్ళగా వాహనాన్ని తనిఖీ చేయడంతో అందులో 26క్వింటాల రేషన్ బియ్యం ఉన్నాయని, బండి నెంబర్ ఆధారంగా వల్లెపు అనిల్ అనే వ్యక్తి చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన పెద్ద బత్తుల కుమార్ అనే వ్యక్తి వద్ద నుంచి రేషన్ బియ్యాన్ని అక్రమంగా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ కు తరలిస్తున్నట్లు విచారణలో తేలినట్లు సైదాపూర్ ఎస్సై జున్ను ఆరోగ్యం తెలిపారు. కాగా ఇద్దరు పై కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

# బ్రహ్మచారి సినిమా విజయోత్సవ యాత్రను

## రాజన్న ఆలయం నుండి ప్రారంభించిన చిత్ర యూనిట్..



**వేములవాడ మే 23 (మన వార్త ప్రతినిధి నందు):**
బ్రహ్మచారి సినిమా విజయోత్సవ యాత్ర రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం నుండి ప్రారంభించామని డైరెక్టర్ నర్సింగరావు తెలిపారు. ముందుగా రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ విజయోత్సవ యాత్రను పది రోజులపాటు తెలంగాణ వ్యాప్తంగా విజయవంతంగా బ్రహ్మచారి సినిమా నడిచే థియేటర్లు వద్ద విజయోత్సవ ర్యాలీని నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణ యాస, భాషతో మీ ముందుకు వచ్చిన ఈ సినిమాను ఎంతగానో ఆదరించి బ్రహ్మరథం పట్టినందుకు ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. విజయవంతంగా నడిచే ఏరియాలలో విజయోత్సవ యాత్రను కొనసాగిస్తామని మీడియాతో తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ నరసింగరావు, హీరో మల్లేష్,గొడుగు రాజు,అజ్జు, సినిమా యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన..

- పేద కొరకు ముందు ముందు మరిన్ని గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తాం.
- వైద్య శిబిరానికి సహకరించిన గ్రామ పంచాయితి కార్యాలయ నిర్వాహకులకు, పెద్దలకు కుతజ్ఞతలు..
- ఆసుపత్రుల మేనేజ్మెంట్ ఎల్క దేవేందర్ రెడ్డి ..



**ఇల్లందకుంట, మే 23( మన వార్త ప్రతినిధి)**
అమృత ఆసుపత్రి మరియు ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి జమ్మికుంట వైద్యులు గురువారం మర్రిపెల్లిగూడెంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్య శిబిరానికి సుమారుగా 400 ల మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి సుమారుగా 80,000 రూపాయల విలువగల మందులు ఉచితంగా పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో సూపర్ స్పెషలిటీ వైద్యులు డా. భావనా రెడ్డి నరాల వైద్య నిపుణులు, డా. ప్రశాంత్ రెడ్డి గుండె వైద్య నిపుణులు, డా. శ్రీనివాస్ జనరల్ ఫిజిషియన్, డా. విజేత రెడ్డి ఛాతి వైద్య నిపుణులు రోగులకు పరీక్షలు చేశారు. హాస్పిటల్ సిబ్బంది తమ సేవలను అందించారు. వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేసినందుకుమర్రిపెల్లిగూడెం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ డాక్టర్లకు మరియు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. పేద ప్రజలకొరకు ముందు ముందు మరిన్ని గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు చేయనున్నట్లుఅమృత హాస్పిటల్ మరియు ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ మేనేజ్మెంట్ ఎల్క దేవేందర్ రెడ్డి తెలియజేశారు.వైద్య శిబిరానికి సహకరించిన గ్రామ పంచాయితి కార్యాలయ నిర్వాహకులకు, పెద్దలకు ఆస్పత్రి యాజమాన్యం ప్రత్యేక కృత్ఙతలు తెలిపారు.




# నైట్ టైమ్ ఐస్ క్రీమ్ తింటున్నారా?



**మన వార్త** ఐస్ క్రీమ్ అంటే ఇష్టపడని వారు ఎవరుంటారు. పెద్దల నుంచి పిల్లల వరకు ప్రతి ఒక్కరూ దీనిని ఎంతో ఇష్టంగా తింటుంటారు. అయితే చాలా మందికి రాత్రి సమయంలో ఐస్ క్రీమ్ తినడం చాలా ఇష్టం. నైట్ తొమ్మిది తర్వాత నడుచుకుంటూ వెళ్లి ఐస్ క్రీమ్ బండి వద్ద ఐస్ క్రీమ్ తినడం చాలా మంచి ఫీలింగ్‌ను ఇస్తుందని ఎంతో మంది చెప్పుకొస్తుంటారు. అయితే దీనిపై ఆరోగ్యనిపుణులు మాత్రం షాకింగ్ కామెంట్స్ చేశారు. నైట్ టైమ్ ఐస్ క్రీమ్ తినడం రొమాంటిక్ అనుకోకుండి.. ఇది చాలా ప్రమాదకరం అంటున్నారు వారు. రాత్రి అన్నం తిన్న తర్వాత ఐస్ క్రీమ్ తినడం వలన ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా విపరీతంగా బరువు పెరిగి, ఊబకాయం బారిన పడే ఛాన్స్ ఎక్కువగా ఉంటుందంట. అంతే కాకుండా ఐస్ క్రీమ్‌లో కెలరీలు ఎక్కువగా ఉంటాయి. చక్కెరచ కొవ్వు కూడా చాలా ఎక్కువగా ఉంటుంది. మన బరువు పై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. అలాగే హార్మోన్లను నియంత్రించే సామర్థ్యం కోల్పోయేలా చేస్తుందంట. అంతేకాకుండా నిద్ర లేమి సమస్య కూడా తలెత్తే అవకాశం ఉన్నదంట. అలాగే గ్యాస, అసిడిటీ, అజీర్ణం లాంటి సమస్యలు తలెత్తుతాయంట. అందువలన రాత్రి సమయంలో అస్సలే ఐస్ క్రీమ్ తినకూడదు అంటున్నారు నిపుణులు. ఒక వేళ మీకు నైట్ టైమ్ స్వీట్ తినాలనిపిస్తే తేనే, స్వీట్ ఫ్రూట్స్, డార్క్ చాక్లెట్ మొదలైన వంటి వాటిని తీసుకోవాలని చెబుతున్నారు. దీని వలన ఆరోగ్యం బాగుండటమే కాకుండా , అతి బరువు, ఊబకాయం నుంచి బయటపడవచ్చునంట.

## పిల్లలు సంపన్నుల పట్ల ఈర్ష్య పడతారా..?



**మన వార్త** మనమందరం చిన్నతనంలో ఈ పరిస్థితిని ఎదుర్కొన్నాము. ఒకానొక సమయంలో మనకంటే మెరుగైన స్థితిలో ఉన్న వారి పట్ల మనం స్వల్పంగా అసూయపడతాము. కానీ కాలక్రమేణా మనం దాని గురించి ఆలోచించి నవ్వుతాము.అవును, మనం మన స్వంతంగా నిలబడి చాలా డబ్బు సంపాదించడం ప్రారంభించినప్పుడు, మనకు డబ్బు ఒక వస్తువుగా తెలియదు. డబ్బు దేనినైనా కొనగలదని మన చిన్ననాటి ఆలోచనలు తప్పు , డబ్బుతో ప్రతిదీ కొనలేమని, ముఖ్యంగా డబ్బు ఆనందాన్ని కొనదని మేము గ్రహించాము. మనం ఒక నిర్దిష్ట వయస్సు వచ్చిన తర్వాత మాత్రమే దానిని గ్రహిస్తాము. అలాంటప్పుడు మన పిల్లలు సంపన్నులంటే అసూయపడితే దాన్ని హ్యాండిల్ చేసే పరిపక్వత మనలో ఉండాలి. సాధారణంగా ఈ విషయంలో వచ్చే అసూయ ఏంటంటే.. ఆమె/అతను మాత్రమే చక్కని డ్రెస్ వేసుకుంటాడు, వాళ్ల ఇంట్లో వాళ్లకే కారు ఉంటుంది కానీ మన ఇంట్లో వాళ్లకు బట్టలంటే, వస్తువులంటే అసూయ కలుగుతుంది. దీన్ని నిర్వహించడానికి కొన్ని మార్గాలు ఉన్నాయి. ఎందుకంటే నిరంతరం అసూయపడే పిల్లల బ్రెయిన్ బ్యాలెన్స్ దెబ్బతింటుంది కాబట్టి దీనికి సరైన మార్గం, నిర్ణయం తీసుకోవాల్సింది తల్లిదండ్రులే. 1. భావాలను గౌరవించండి: మొదట, మీ పిల్లలతో కూర్చోండి , హృదయపూర్వకంగా ఉండటానికి సమయాన్ని వెచ్చించండి. వారి మనసులో ఏముందో తెలుసుకోండి. వారి భావాలకు విలువ ఇవ్వండి. మీరు వారి పట్ల అసూయపడుతున్నారని నేరుగా ఎత్తి చూపవద్దు. 2. ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోండి: మీ ఆర్థిక స్థితిని వారికి వివరించండి. ఇది మీకు అర్థమైనది అని వారికి తెలియజేయండి. ఇది వారికి మంచి అవగాహనను ఇస్తుంది. అసూయను కూడా నివారిస్తుంది. 3. శ్రమ గురించి మాట్లాడండి: స్వీయ-నిరాశ లేదా అసూయపడే పిల్లలకు కష్టపడి పని యొక్క ప్రాముఖ్యత గురించి మాట్లాడండి. మనం కష్టపడితే ఆ ఉన్నత స్థాయికి చేరుకోగలం కాబట్టి పని ఉన్నతమైనదని గ్రహించండి.

## పాదాల్లో వాపు కనిపిస్తుందా...



**మన వార్త** పాదాల వాపు అనేది ఒక సాధారణ సమస్య. కానీ అది అప్పుడప్పుడు సంభవిస్తే మాత్రమే. కానీ ఇది ప్రతిరోజూ లేదా తరచుగా జరగడం అనేక రకాల సమస్యల లక్షణం కావచ్చు. సాధారణ సందర్భాల్లో రక్త ప్రసరణ సరిగ్గా జరగకపోవడం వల్ల కాళ్ళలో వాపు మొదలవుతుంది. అంతేకాకుండా ఇది తరచుగా శారీరక లేదా మానసిక సమస్యలకు సంకేతం అంటున్నారు నిపుణులు. అలాగే ఈ కాళ్ళలో వాపు మూత్రపిండాల వ్యాధి కారణంగా కూడా ఉంటుందంటున్నారు. కొంతమందిలో ఇది గుండె జబ్బులకు కూడా సంబంధించినది. అందువల్ల మీ పాదాలలో వాపు సమస్య ఉంటే, దానిని నిర్లక్ష్యం చేయకుండా వైద్యుడిని వెంటనే సంప్రదించాలంటున్నారు నిపుణులు.ఆర్థరైటిస్.. పెరుగుతున్న వయస్సుతో ప్రజలు ఆర్థరైటిస్ సమస్యను అభివృద్ధి చేస్తారు. దీని కారణంగా పాదాలలో నొప్పి, వాపు వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. అనారోగ్య సిరలు.. అనారోగ్య సిరలు విస్తరించిన సిరలు. ఇది శరీరంలోని ఏదైనా నరాల పై ప్రభావం చూపుతుంది. కానీ ఇది పాదాలు లేదా కాలి వేళ్లను ఎక్కువగా ప్రభావితం చేస్తుంది. ఈ సిరలు కాళ్ళలో వాపు, నొప్పిని కలిగిస్తాయి. గుండె సమస్యలు.. నెమ్మదిగా గుండె కొట్టుకోవడం, పనితీరు తగ్గడం వంటి గుండె సమస్యలు గుండె జబ్బులు, కాళ్ళలో వాపునకు దారితీస్తాయి. మూత్రపిండాల వ్యాధి.. కిడ్నీ వ్యాధికి అతి ముఖ్యమైన సంకేతం కాళ్లలో వాపు. సోడియం తగిన మోతాదులో కిడ్నీలకు చేరినప్పుడు కిడ్నీలు సరిగా పనిచేయక కాళ్లు వాచిపోతాయి. కాలేయ వ్యాధి.. కాలేయ వ్యాధి, సిర్రోసిస్ వంటివి శరీరంలో ద్రవం పేరుకుపోవడానికి కారణమవుతాయి. దీని వలన కాళ్ళలో వాపు వస్తుంది.

# వారానికోసారి క్యాబేజీ

## తినడం వల్ల బోలెడు లాభాలు..



**మన వార్త** క్యాబేజీలో సల్ఫోరఫేన్, కాయెంఫెరాల్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి యాంటీ ఇంఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. అందువల్ల క్యాబేజీని తింటే కీళ్ల నొప్పులు, వాపు సమస్యలు రాకుండా నివారించవచ్చు.క్యాబేజీలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంతో పాటు కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. తద్వారా చర్మ సౌందర్యాన్ని కాపాడుతుంది. క్యాబేజీ నీటిని రోజూ తాగితే శరీర రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ఫెక్షన్లు దూరమవుతాయి. విషజ్వరాలు, బాక్టీరియా, వైరస్‌ల నుంచి శరీరాన్ని కాపాడుతుంది. దృష్టి సమస్యలు పోతాయి. కంటి చూపు మెరుగుపడుతుంది. కంటి చూపు తగ్గిన వారు క్యాబేజీ నీటిని వాడితే చాలా మంచిది. అలాగే ఈ నీటిని తాగితే ముఖంపై ఉన్న మచ్చలు పోతాయి. క్యాబేజీలోని కాల్షియం, మెగ్నీషియం, పొటాషియంలు ఉండడంతో ఎముకలకు బలాన్నిస్తాయి. ఆల్కహాల్ సేవించడం వల్ల కలిగే దుష్పరిణామాల నుంచి విముక్తి కలిగేలా చేస్తుంది. లివర్ శుభ్రపరుస్తుంది. శరీరంలో పేరుకుపోయిన వ్యర్థాలు తొలగిపోతాయి. అల్సర్‌తో బాధపడేవారు ఈ నీరు వాడితే చాలా మంచిది. క్యాన్సర్‌తో బాధపడుతున్న వారు క్యాబేజీ వాడితే రక్తహీనత తొలగిపోతుంది. అలాగే క్రొవ్వు కరిగిపోతుంది. క్యాబేజీలో డైటరీ ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణశక్తిని మెరుగుపర్చడంతో పాటు మలబద్ధకం సమస్యను నివారించడంలో దోహదపడుతుంది. ఎరుపురంగు క్యాబేజీలో ఆంథోసయానిన్స్ అనబడే శక్తివంతమైన సమ్మేళనం ఉంటుంది. ఇధి గుండె జబ్బులు రాకుండా నివారిస్తుంది. క్యాబేజీలో విటమిన్ కె అధికంగా ఉంటుంది. ఇది రక్తనాళాల్లో రక్తం గడ్డ కట్టకుండా నివారిస్తుంది. అలాగే గాయాలు అయినపుడు రక్తస్రావం అవకుండా చూస్తుంది. క్యాబేటీలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది బీపీని నియంత్రణలో ఉంచుతుంది. రక్తనాళాల్లో రక్త ప్రవాహాన్ని మెరుగుపర్చి గుండెకు రక్తసరఫరా మెరుగపడేలా చేస్తుంది. క్యాబేజీలో డైటరీ ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను కరిగించడంలో సహాయపడతాయి. తద్వారా పొట్ట చుట్టూ కొవ్వు కరిగిపోయి బరువు కూడా తగ్గుతారు. క్యాబేజీలో కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం అదికంగా ఉంటాయి. ఇవి ఆల్కహాల్ సేవించడం వల్ల కలిగే దుష్పరిణామాల నుంచి లివర్‌ను కాపాడతాయి. శరీరంలో పేరుకుపోయిన వ్యర్థాలను శుభ్రం చేసి కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.

# మెలకువగా ఉండేందుకు కోఫీలను

## తెగ తాగేస్తున్న యువత..!



**మన వార్త** ప్రజలు తరచుగా టీ లేదా కాఫీ సిప్‌తో ఉదయం ప్రారంభిస్తారు. కొందరికి బ్రేక్‌ఫాస్ట్‌తో పాటు టీ తాగే అలవాటు ఉంటే మరికొందరికి బెడ్ మీద నుంచే టీ తాగే అలవాటు ఉంటుంది. పెద్ద పిల్లలు కూడా టీ లేదా కాఫీకి అలవాటు పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తాజాగా ఓ పరిశోధనలో ఆశ్చర్యకరమైన విషయం వెలుగులోకి వచ్చింది. 18 శాతం మంది టీనేజర్లు మెలకువగా ఉండేందుకు కెఫిన్ తాగుతున్నారని తాజాగా ఓ అధ్యయనం వెల్లడించింది. అమెరికాకు చెందిన మిచిగాన్ యూనివర్శిటీ నిర్వహించిన ఒక అధ్యయనంలో 25 శాతం మంది తల్లిదండ్రులు తమ టీనేజ్ పిల్లలు ప్రతిరోజూ కెఫిన్ తీసుకుంటారని నివేదించారు. ఈ సర్వే కో-డైరెక్టర్, మోట్ శిశువైద్యుడు సుసాన్ వూల్‌ఫోర్డ్ ఇలా అన్నారు. యువకులకు కెఫిన్ తీసుకోవడం ఎంతవరకు పరిమితం చేయాలనే విషయం చాలా మంది తల్లిదండ్రులకు తెలియదని మా నివేదిక చూపిస్తుంది. ఈ అధ్యయనం ఫిబ్రవరిలో 1,095 మంది యువకుల తల్లిదండ్రుల నుండి అందుకున్న సమాచారం ఆధారంగా రూపొందించబడిందన్నారు. తల్లిదండ్రులు తమ టీనేజ్‌కి అత్యంత సాధారణ కెఫిన్ మూలాలు సోడా (73 శాతం), టీ (32 శాతం), కాఫీ (31 శాతం), ఎనర్జీ డ్రింక్స్ (22 శాతం) అని నివేదించారు. వారు ఎక్కువగా ఇంట్లో (81 శాతం), బయట తినే సమయంలో (43 శాతం), స్నేహితులతో (3 శాతం), పాఠశాలలో (25 శాతం) కెఫిన్ తీసుకుంటారని అధ్యయనంలో వెల్లడించారు. వూల్‌ఫోర్డ్ ఇంకా మాట్లాడుతూ.. కెఫీన్ అనేది మెదడు, నాడీ వ్యవస్థను ఉత్తేజపరిచే ఒక ఔషధం. ఇది అధిక మొత్తంలో యువతలో అనేక రకాల ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. అమెరికన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ పిల్లలు, యుక్తవయస్కుల కెఫిన్ వినియోగాన్ని నిరుత్సాహపరుస్తుందన్నారు. ఇతర నిపుణులు టీనేజ్‌లకు రోజుకు 100mg పరిమితిని సిఫార్సు చేస్తున్నారని అధ్యయనం తెలిపింది. దాదాపు 60 శాతం మంది తల్లిదండ్రులు అధిక కెఫిన్ కలిగిన ఉత్పత్తుల ప్రమాదాల గురించి తాము విన్నామని చెప్పారు. అయితే దాదాపు సగం మంది తమ టీనేజ్ కోసం పానీయాలు కొనుగోలు చేసేటప్పుడు కెఫిన్ కంటెంట్‌పై చాలా అరుదుగా శ్రద్ధ చూపుతారని చెప్పారు. తల్లిదండ్రులు ఎక్కువ కెఫీన్ ప్రతికూల ప్రభావాల గురించి వారి టీనేజ్‌లతో మాట్లాడాలి. వారు ఇంట్లో, పాఠశాలలో లేదా స్నేహితులతో కలిసి ప్రయత్నించగల కెఫిన్ లేని ఉత్పత్తులకు ప్రత్యామ్నాయాలను కనుగొనాలని వూల్‌ఫోర్డ్ చెప్పారు. తల్లిదండ్రులు కెఫీన్ ప్రమాదాలను, దానిని తగ్గించే వ్యూహాలను వివరించడంలో టీనేజ్ హెల్త్ కేర్ ప్రొవైడర్‌ను కూడా చేర్చుకోవచ్చు అని పేర్కొన్నారు.


# స్మార్ట్ ఫోన్ పక్కన లేకపోతే

## నిద్ర పట్టడం లేదా?



**మన వార్త** ప్రస్తుతం ఫోన్ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో భాగమైపోయింది. బంధాలు, బంధుత్వాలు వదులుకోవడానికైనా సిద్ధపడుతున్నారు కానీ, స్మార్ట్ ఫోన్ వాడటం మాత్రం ఆపేయడం లేదు.అంతలా ఫోన్‌కు అడెక్ట్ అయిపోయారు. ఉదయం లేచిదంటే, నైట్ పడుకునే వరకు చేతిలో ఫోన్. వీరు వారు అనే తేడా లేకుండా.. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ ఇదే దారిలో వెళ్తున్నారు. స్మార్ట్ ఫోన్‌ను అతిగా యూస్ చేయకూడదు, ఆరోగ్యానికి అది మంచిది కాదు అని ఎంత మంది ఎన్ని చెప్పినా వాటిని ఎవరూ పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా రాత్రి పడుకునే సమయంలో కూడా దానిని తలకు దగ్గరగా లేదా, పక్కనే పెట్టుకొని పడుకుంటున్నారు. అయితే ఇది ఆరోగ్యానికి చాలా హానికరం అంటున్నారు నిపుణులు. స్మార్ట్ ఫోన్ పక్కలోనే పెట్టుకొని పడుకోవడం వలన అనేక అనారోగ్య సమస్యలు చుట్టుముట్టే అవకాశం ఉన్నదంటున్నారు. కాగా, ఆ సమస్యలు ఏంటో ఇప్పుడు చూద్దాం. స్మార్ట్ ఫఓన్ నుంచి వచ్చే నీలి కాంతి అనేది మెలటోనిన్ అనే హార్మోన ఉత్పత్తిని తగ్గిస్తుంది. దీని వలన నిద్రలేమి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అంతే కాకుండా మొబైల్ రేడియో ఫ్రీక్వెన్సీ రేడియేషన్‌ను విడుదల చేస్తుంది. ఇది క్యాన్సర్ కారకమని, దీని వలన చాలా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. అందువలన నైట్ టైమ్‌లో మొబైల్ ఫోన్‌కు చాలా దూరంగా ఉండాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తుంది. అంతే కాకుండా స్మార్ట్ ఫోన్ పక్కనే పెట్టుకొని పడుకోవడం వలన నరాల బలహీనత. నడుము నొప్పి, మెడ నొప్పి, క్యాన్సర్, చెవుడు, మెదడులో రేడియేషన్ వలన ప్రాణాంతకమైన గ్లియోమో అనే కణితులు ఏర్పడటం ఇది మెదడు క్యాన్సర్‌కు దారితీయడం లాంటిది జరుగుతుదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అందువలన సాధ్యమైనంత వరకు స్మార్ట్ ఫోన్‌కు చాలా దూరంగా ఉండాలని వారు చెబుతున్నారు.

# మెగా ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్..!




మెగాస్టార్ చిరంజీవి తమ్ముడిగా సినిమాల్లోకి వచ్చినా.. తనదైన శైలి యాక్టింగ్‌తో ప్రత్యేకమైన ఇమేజ్‌ను దక్కించుకున్నాడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్. ఇలా చాలా తక్కువ సమయంలోనే స్టార్ స్టేటస్‌ను కూడా చేరుకున్నాడు.అప్పటి నుంచి వెనుదిరిగి చూడని పవర్ స్టార్..వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తూనే ఉన్నాడు. మధ్యలో రాజకీయాల కోసం సినిమాలకు బ్రేక్ ఇచ్చినా.. మళ్లీ రీఎంట్రీ ఇచ్చి వరుసగా ప్రాజెక్టులను లైన్‌లో పెట్టుకుంటూనే ఉన్నాడు. ఇలా ఇప్పుడు పవన్ కోసం త్రివిక్రమ్ మరోసారి రంగంలోకి దిగినట్లు తెలిసింది. ఆ వివరాలను మీరే చూడండి. 'వకీల్ సాబ్' మూవీతో గ్రాండ్ రీఎంట్రీని సొంతం చేసుకున్న పవర్ స్టార్ పవన్ కల్యాణ్.. దీని తర్వాత 'భీమ్లా నాయక్' అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. దీనికి అదిరిపోయే స్పందన లభించడంతో వసూళ్లు భారీగానే వచ్చాయి. దీని తర్వాత పవన్ కల్యాణ్ 'బ్రో' అనే సినిమాతో వచ్చాడు. కానీ, ఇది మాత్రం అతడికి నిరాశనే మిగిల్చిందన్న విషయం తెలిసిందే.ప్రస్తుతం పవన్ కల్యాణ్ 'హరిహర వీరమల్లు' అనే సినిమా చేస్తున్నాడు. అలాగే, స్టైలిష్ డైరెక్టర్ హరీశ్ శంకర్‌తోనూ 'ఉస్తా భగత్ సింగ్', సుజిత్ దర్శకత్వంలో 'ఓజీ' అనే సినిమాలు చేస్తున్నాడు. వీటితో పాటు సురేందర్ రెడ్డి దర్శకత్వంలో మరొకటి చేసేందుకు పవన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. వీటిని ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ వస్తున్నాడు.పవర్ స్టార్ పవన్ కల్యాణ్ జనసేన పార్టీని స్థాపించిన విషయం తెలిసిందే. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అతడితో పాటు ఆ పార్టీ తరపున చాలా మంది బరిలో నిలిచారు. దీంతో పవన్ సినిమా షూటింగ్‌లకు బ్రేక్ ఇవ్వాల్సి వచ్చింది. ఇలా చాలా రోజుల పాటు గ్యాప్ తీసుకుంటాడని అంతా అనుకున్నారు. కానీ, త్వరలోనే అతడు ఓజీ షూట్‌లో పాల్గొంటున్నాడు.

# షాకింగ్ కొమెంట్స్ చేసిన గౌతమి..!



**మన వార్త** సినియర్ నటి గౌతమి.. ఈ పేరుకు పెద్దగా పరిచయం అవసరం లేదు. ఒకప్పుడు స్టార్ హీరోయిన్ లలో ఈమె కూడా ఒకరు. అయితే ఈమె మొదట డిజైనర్ గా చిత్ర పరిశ్రమలో తన ప్రయాణాన్ని మొదలుపెట్టింది.ఇక ఆ తర్వాత క్యారెక్టర్ ఆర్టస్టుగా, హీరోయిన్ గా పలు సినిమాల్లో అలరించి ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకుంది. అంతేకాకుండా.. ఇటు తెలుగు, తమిళ్ ఇండస్ట్రీలో స్టార్ హీరోస్ నటించి స్టార్ స్టేటస్ ను సంపాదించుకుంది. అయితే సినీ జీవితాన్ని అందంగా డిజైన్ చేసుకున్న గౌతమి.. వ్యక్తిగత జీవితంలో మాత్రం ఎన్నో ఒడిదుడుకలను ఎదుర్కొంది. అయితే తాజాగా ఓ ఇంటర?్వరీలో పాల్గొన్న గౌతమి రిలేషిన్‌షిప్ పై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఆ వివరాల్లోకి వెళ్తే..ప్రముఖ సినీయర్ నటి గౌతమి తన సినీ జీవితంలో స్టార్ స్టేటస్ ను సంపాదించుకున్నా.. వ్యక్తిగత జీవితంలో మాత్రం ఎన్ని ఒడిదుడుకులు ఎదుర్కొందో అందరికీ తెలిసిందే. కాగా, మొదట్లో ఈమె బిజినెస్‌మెన్ సందీప్ భాటియాను పెళ్లాడింది. ఇక వీరిద్దరికి కూతురు సుబ్బలక్ష్మి జన్మించింది. అయితే పాప ఏడాదికే గౌతమి తన భర్తకు విడాకులు ఇచ్చేసింది. ఆ తర్వాతి కాలంలో కమల్ హాసన్ తో ప్రేమలో పడింది. ఈ క్రమంలోనే చాలాకాలం వీరిద?రూ సహజీవనం కూడా చేశారు. అలా కొంతకాలం గడిచిన వీరి ప్రేమాయణంలో ఏం జరిగిందో తెలియదు కానీ, 2016లో వీరిద్దరూ విడిపోయిన సంగతి తెలిసిదే. ఇదిలా ఉంటే.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న గౌతమి రిలేషన్‌షిప్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఈ సందర్భంగా గౌతమి మాట్లాడుతూ.. నీ బలం నువ్వే.. ఎందుకంటే బాధేసినప్పుడు నచ్చిన వ్యక్తి వీడియోలు చూడటమో లేదా నీలో ధైర్యాన్ని నింపే వ్యక్తి మాటలు వినడమో చేస్తుంటాం. ఇలా ఒక్కొక్కరు ఒక్కో దారి అనుసరిస్తుంటారు. అలా ప్రతి ఒక్కరినీ ఏదో ఒక అంశం ఇన్‌స్పైర్ చేస్తూ.. దానికి అట్రాక్ట్ అవుతారు. కానీ నిజమైన బలం వేరెవరూ కాదు. నాకు నేను, నీకు నువ్వే అసలైన బలం. అంతేకాకుండా.. ఒక రిలేషన్‌షిప్ వర్కవుట్ కాలేదంటే దానికి పూర్తి బాధ్యత నీదేనని నీ నెత్తిన వేసుకోవాల్సిన అవసరం లేదు. ఎందుకంటే.. ఏ రిలేషన్ అయినా సరే ఇద్దరు వ్యక్తుల మధ్యలో ఒక కేంద్ర బిందువు ఉంటుంది. ఇక అక్కడ సమానంగా చేరుకోవాలి.

# ఆర్సీబీని ఆటాడుకుంటున్న సీఎస్‌కే ఫ్యాన్స్!



**మన వార్త** ఐపీఎల్ 2024 సీజన్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ప్రయాణం ముగిసింది. లీగ్ దశలో చావో రేవో తేల్చుకోవాల్సిన మ్యాచ్ సీఎస్‌కేతో జరిగింది. ఈ మ్యాచ్‌లో పోరాట స్ఫూర్తి కనబర్చిన ఆర్సీబీ జట్టు.. సీఎస్‌కేను ఓడించి ప్లేఫ్‌కు చేరింది. దీంతో సీఎస్‌కే ప్లేఆఫ్ ఆశలు ఆవిరయ్యాయి. టీమిండియా మాజీ కెప్టెన్, మిస్టర్ కూల్, జార?ండ్ డైనమైట్‌గా ఫ్యాన్స్ పిలుచుకునే ధోనికి ఈ ఐపీఎల్ చివరిదిగా అందరూ భావిస్తున్న వేళ.. వారి ఆశలపై ఆర్సీబీ నీళ్లు చల్లించింది. దీంతో సీఎస్‌కే ఫ్యాన్స్ కాస్త నొచ్చుకున్నారు. మరోవైపు మ్యాచ్ అనంతరం ఆర్సీబీ మాజీ సారథి, టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ మిస్టర్ కూల్ ధోనీకి కనీసం కరచాలనం కూడా చేయలేదు. మరోవైపు ఆర్సీబీ ఫ్యాన్స్ సీఎస్‌కే జట్టును తెగ ట్రోల్ చేశారు. ఇక ప్లేఆఫ్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టుతో ఆర్సీబీ ఎలిమినేటర్ మ్యాచ్‌లో తలపడింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన రాజస్థాన్ రాయల్స్ బౌలింగ్ ఎంచుకుంది. కీలక మ్యాచ్ లలో కుదురుగా ఆడిన ఆర్సీబీ ఆటగాళ్లు మొదట భారీ స్కోర్ దిశగా వెళ్తున్నట్లు కనిపించింది. కానీ, తర్వాత విటెట్లు పడడంతో 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 172 పరుగులు చేసింది. 173 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ రాయల్స్ జట్టు నిదానంగా ఆడుతూ టార్గెట్ ఛేదించింది. చివరలో వరుసగా వికెట్లు పడడంతో కాస్త ఒత్తిడికి లోనైనా విజయం మాత్రం వరించింది. దీంతో కప్పు కొట్టాలన్న ఆర్సీబీ ఆశలు ఆవిరయ్యాయి. ఎలిమినేటర్ మ్యాచ్ కావడంతో ఆర్సీబీ ఆట ముగిసింది.

# ఆస్పత్రి పాలైన షారుక్ ఖాన్..?



**మన వార్త** బాలీవుడ్ స్టార్ హీరోషారుఖ్ ఖాన్ ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వరుస సినిమాలతో దూసుకుపోతున్న షారుఖ్ ఖాన్ రేంజ్ రోజు రోజుకి పెరుగుతూనే ఉంది..గతంలో వసప్లాకులతో సతమతమవుతున్న సమయంలో పఠాన్ సినిమాతో బ్లాక్ బాస్టర్ విజయాన్ని అందుకున్నారు. ఆ తర్వాత వరుసగా సినిమాలు చేస్తూనే ఉన్నారు షారుక్ ఖాన్. ఇప్పుడు తాజాగా బాలీవుడ్ లో వినిపిస్తున్న సమాచారం మేరకు షారుఖ్ ఖాన్ ఆసుపత్రి పాలైనట్లుగా తెలుస్తోంది. అనారోగ్యం కారణంగా ఈ రోజున అహ్మదాబాద్ లోని కేడి హాస్పిటల్ లో చేరినట్లుగా సమాచారం.. షారుక్ ఖాన్ కు డిహైడ్రేషన్ కారణంగానే అస్వస్థకు గురైనట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఈ విషయం తెలిసి షారుక్ ఖాన్ అభిమానులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం షారుఖ్ ఖాన్ ఐపీఎల్ లో చాలా బిజీగా ఉన్నారు. కోల్ కత్తా నైట్ రైడర్స్ ఫ్రాంచెస్ యజమాని గా షారుఖ్ ఖాన్ ఉన్న సంగతి అందరికీ తెలిసిందే..ఈ నేపథ్యంలోనే ఆయన వరుసగా మ్యాచ్లకు అటెండ్ అవుతూ ఉన్నారు. ఈ సమయంలోనే హిట్ స్ట్రోక్ తగిలినట్లుగా సమాచారం. దీంతో డిహైడ్రేషన్తో ఒక్కసారిగా అస్వస్థకు గురయ్యారు షారుఖ్ ఖాన్.. ఇందుకు సంబంధించి షారుఖ్ ఖాన్ టీమ్ అధికారికంగా ఏమైనా ప్రకటిస్తుందేమో అన్నట్లుగా అటు నేటిజన్స్ అభిమానులు సైతం చాలా ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. షారుక్ ఖాన్ సినిమాల విషయానికి వస్తే జవాన్, ఢంకీ సినిమాతో ప్రేక్షకులను చివరిగా అలరించారు.ఈ సినిమా బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుం

# ఆ డెవిల్ ఎవరు?



**మన వార్త** ఆ డెవిల్ ఎవరు?ఆదా శర్మ ప్రస్తుతం నేషనల్ వైడ్‌గా క్రేజీ బ్యూటీగా మారిపోయారు. 'ది కేరళ ఫైల్స్, బస్తర్' వంటి సినిమాలతో ఆదా శర్మ రేంజ్ మారిపోయింది. చాలా కాలం తరువాత అదా శర్మ ప్రస్తుతం తెలుగు వారిని 'సి.డి' క్రిమినల్ ఆర్ డెవిల్' అనే సినిమాతో పలకరించ బోతున్నారు. కృష్ణ అన్నం దర్శకత్వం వహించిన ఈ మూవీని ఎస్ఎస్‌సిఎమ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మించారు. ఈ మూవీకి గిరిధర్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరించారు. హర్రర్, యాక్షన్, సస్పెన్స్, థ్రిల్లర్ జోనర్లకు ఎక్కువగా డిమాండ్ ఉంది. కంటెంట్, కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలు ఎక్కువగా సక్సెస్ అవుతున్నాయి. ఈ సినిమా కూడా ఓ డిఫరెంట్ కాన్సెప్ట్‌తో రాబోతోంది. ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్స్, టీజర్, ట్రైలర్ ఇలా అన్నీ కూడా సినిమా మీద అంచనాలు పెంచేశాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. సెన్సార్ సభ్యులు ఈ చిత్రానికి యు/ఏ సర్టిఫికేట్‌ను జారీ చేశారు. ఈనెల 24న ఈ చిత్రం భారీ ఎత్తున విడుదల కాబోతోంది. విశ్వంత్, జబర్దస్త్ రోహిణి, భరణి శంకర్, రమణ భార్గవ్, మహేష్ విట్టా తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు.

# ఐపీఎల్ కు దినేశ్ కార్తీక్ గుడ్ బై



**మన వార్త** ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్) చరిత్రలో అత్యంత విజయవంతమైన భారత వికెట్ కీపర్ బ్యాటర్‌లలో దినేష్ కార్తీక్ ఒకడు. తమిళనాడుకు చెందిన కార్తీక్ 17 సుదీర్ఘ సీజన్‌లు ఆడిన తర్వాత ఐపీఎల్ కు గుడ్ బై చెప్పాడు. బుధవారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఓడిన అనంతరం కార్తీక్ తన నిర్ణయాన్ని ప్రకటించాడు. మైదానం నుంచి .. కార్తీక్ తన గ్లౌజులు తీసి ప్రేక్షకులకు అభివాదం చేశాడు. దినేష్ కార్తీక్ ఐపీఎల్‌లో 257 మ్యాచ్‌లు ఆడాడు. ఐపీఎల్ ప్రారంభ సీజన్‌లో ఢిల్లీ డేర్‌డెవిల్స్ తరపున అరంగేట్రం చేశాడు. అతను ఐపీఎల్‌లో ఆరు జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. గతంలో ఢిల్లీ డేర్‌డెవిల్స్, కింగ్స్ ఎలెవన్ పంజాబ్, ముంబై ఇండియన్స్, గుజరాత్ లయన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లకు ఆడాడు. చివరగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ప్రాతినిధ్యం వహించాడు. 2018లో కోల్‌కతా నైట్ రైడర్స్‌ను ప్లేఆఫ్‌లకు కూడా నడిపించాడు. కుడిచేతి వాటం బ్యాటర్ 26.32 సగటుతో 135.36 స్ట్రైక్ రేట్‌తో 4842 పరుగులు చేశాడు. అతని కెరీర్ చివరి భాగంలో ఫినిషర్ టోపీని ధరించాడు. 2024 మరియు 2022 సీజన్‌లలో ఆర్.సి.బి విజయంలో కీలక పాత్ర పోషించాడు. అయితే, అతను అత్యధికంగా పూర్తి చేయలేకపోయాడు. ఐపీఎల్ 2024లో కార్తీక్ 15 మ్యాచ్‌లు ఆడి 326 పరుగులు చేశాడు. డీకే అత్యధిక స్కోర్ 97 నాటౌట్. కీపర్‌గా 145 క్యాచ్‌లు, 37 స్టంప్ ఔట్లు, 15 రనౌట్స్ చేశాడు.

# అమెరికా సంచలనం

## బంగ్లాదేశ్‌పై ఐదు వికెట్ల తేడాతో గెలుపు



హ్యూస్టన్(అమెరికా)**మన వార్త** : టి20 ప్రపంచకప్‌కు ఆతిథ్యమిస్తున్న అమెరికా జట్టు ఆసియా జట్టు బంగ్లాదేశ్‌కు ఝలక్ ఇచ్చింది. ఇరుజట్ల మధ్య జరుగుతున్న మూడు టి20ల సిరీస్‌లో భాగంగా మంగళవారం రాత్రి జరిగిన తొలి టి20లో అమెరికా జట్టు ఐదు వికెట్ల తేడాతో బంగ్లాదేశ్‌ను చిత్తుచేసింది. బంగ్లాదేశ్ జట్టు 20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 153పరుగులు చేయగా.. ఆ లక్ష్యాన్ని అమెరికా జట్టు 19.3ఓవర్లలో 5వికెట్లు కోల్పోయి 156పరుగులు చేసి గెలిచింది. హ్యూస్టన్ వేదికగా జరిగిన తొలి టి20లో టాస్ గెలిచిన ఆతిథ్య అమెరికా తొలుత బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్ స్వల్ప వ్యవధిలోనే ఓపెనర్లు లిటన్ దాస్(14), సౌమ్య సర్కార్(20) వికెట్లు కోల్పోయింది. కెప్టెన్ నజ్ముల్ హుసేన్ షాంటో(3) కూడా పూర్తిగా విఫలమయ్యాడు. ఆ తర్వాత తౌహిద్ హృదోరు ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. 47 బంతుల్లో 58 పరుగులతో, మహ్మదుల్లా 31పరుగులతో రాణించారు. దీంతో బంగ్లాదేశ్ జట్టు నిర్ణీత 20ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 153 పరుగులు చేసింది. ఆ లక్ష్యాన్ని అమెరికా 19.3 ఓవర్లలోనే పూర్తిచేసింది. స్టీవెన్ టేలర్(28), ఆండ్రీస్ గౌస్(23), కోరే ఆండర్సన్(34నాటౌట్), హర్మీత్ సింగ్ దంచికొట్టారు. ముఖ్యంగా హర్మీత్ కేవలం 13 బంతుల్లోనే 33 పరుగులు సాధించి జట్టును గెలుపు తీరాలకు చేర్చాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. దీంతో మూడు టి20ల సిరీస్‌లో అమెరికా 1-0 ఆధిక్యతలో నిలిచింది.